**మోసాలపై హెచ్చరిక**

గడిచిన కొన్నేళ్లుగా కార్పొరేట్ నియామక మోసాలు తీవ్రమయ్యాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, దాని గ్రూపు సంస్థల్లో ఆకర్షణీయమైన ఉద్యోగ అవకాశాలున్నాయని, వాటిని ఇప్పిస్తామని హామీ ఇస్తూ కొందరు మోసగాళ్లు అమాయకులైన ఉద్యోగార్థులను కలుస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది. ఉద్యోగం కోసం వెదుకున్న వారు దొరికిన తర్వాత వారిని విశ్వాసంలోకి తీసుకొని ఈ మోసగాళ్లు ఒక నిర్దిష్ట బ్యాంకు ఖాతాకు చెల్లింపులు జరపాలని అంటారు. అపాయింట్‌మెంట్ లేదా ఇంటర్వ్యూ కోసం ఇవన్నీ అవసరమని చెప్తుంటారు.

- **ఇది ఎలా ఉంటుందంటే:** ముందుగా ఈ చెల్లింపులన్నీ సాధారణంగా చిన్న మొత్తాల్లో ఉంటాయి. అభ్యర్థి దీనిని పెద్దగా పట్టించుకోరు, అనుమానం రాదు కాబట్టి వారు అప్రమత్తం కారు.
- ఒకసారి సదరు బాధితుడు స్పందిస్తే, ఇంటర్వ్యూ లేదా అపాయింటమెంట్ తేదీ సమీపిస్తుందని చెప్తూ **మోసగాళ్లు వసూలు చేసే మొత్తాలన్నీ నిదానంగా పెంచుతూ పోతారు.**
- కొన్నిసార్లు, ల్యాప్‌టాప్ వంటి ప్రారంభ **స్టార్టప్ కిట్ అందిస్తామనే సాకుతో పెద్ద మొత్తంలో డబ్బు వసూలు** చేస్తారు.
- ఈ మోసగాళ్లు డబ్బు వసూలు చేయడమే కాదు, అప్లికేషన్ ప్రాసెస్ చేయాలని చెప్తూ వ్యక్తిగత సమాచారాన్ని కూడా తీసుకుంటున్నారు. ఆ డేటాను తర్వాత మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు.

**ఈ మోసాలపై హెచ్చరిక ద్వారా రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, దాని గ్రూప్ సంస్థలు ఉద్యోగార్థులను అప్రమత్తం చేయదలిచాయి:**

- **ఉద్యోగ అవకాశాలు మరియు ఇంటర్వ్యూలు అందించడం లేదా ల్యాప్‌టాప్/యూనిఫామ్, సెక్యూరిటి డిపాజిట్ లేదా కోవిడ్ పరీక్షలు నిర్వహించుట కోసం మేము ఉద్యోగార్థుల నుంచి ఎటువంటి డబ్బు లేదా డిపాజిట్ వసూలు చేయము.**
- **మా తరఫున ఉద్యోగం కల్పించడం లేదా ఉద్యోగ ఆఫర్ ఇవ్వడం లేదా ప్రయోజనాలు అందించడం కోసం మేము ఎటువంటి ఏజెంట్, ఏజెన్సీ లేదా వ్యక్తులను నియమించలేదు.**
- **వాట్సప్ ద్వారా లేదా ఆన్లైన్ పత్రాలను నింపడము ద్వారా మార్కు షీట్లు, ప్యాన్ కార్డు, ఆధార్ కార్డ్, సీవీ వంటి వ్యక్తిగత పత్రాలు పంపించాలని మేము అడగం.**
- **జీమెయిల్, యాహూ, హాట్‌మెయిల్, ఔట్‌లుక్, మొదలైన వ్యక్తిగత ఈమెయిల్ ఐడీల ద్వారా మేము ఎటువంటి సంప్రదింపులు జరపం. ఈమెయిల్ అడ్రస్‌ల ద్వారానే మా నుంచి అధికారిక సమాచారం చేరవేయడం జరుగుతుంది "@ril.com, @jiobp.com"**
- **ఎవరైనా ఎస్ఎంఎస్‌లు పంపించవలసిన అవసరం ఉన్న విధంగా మేము ఎలాంటి ఉద్యోగాలు అందించము.**

ఉద్యోగార్థులు ఎవరైనా అలాంటి ఏజెన్సీ, ఉద్యోగ పోర్టల్ లేదా వ్యక్తులతో లావాదేవీలు జరుపుతున్నట్టు అయితే దానికి వారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఆ ప్రక్రియలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా తలెత్తే ఎటువంటి నష్టాలకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లేదా దాని గ్రూప్ కంపెనీలు ఎటువంటి బాధ్యత వహించవు.

ఒక ఉద్యోగార్థి, వర్తించే విధంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ లి. లేదా జియో యొక్క అధికారిక వెబ్సైట్ ద్వారా తమ ఆఫర్ లేఖ యొక్క ప్రామాణికతను కూడా తనిఖీ చేయవచ్చు.

ఇలాంటి మోసపూరిత నమోదు లేదా ఏదైనా అనుమానాస్పద చర్యను గుర్తించిన వెంటనే పరస్పర ప్రయోజనం కోసం దానిని వెంటనే మా హెడ్ – ఫ్రాడ్ & మిస్‌కండక్ట్ ఇన్వెస్టిగేషన్స్ కు recruitment.fraud@ril.com కు తెలియజేయండి.